అధైర్యపడొద్దు..అండగా ఉంటా

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగరలో మృతుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, మార్చి 22 : అధైర్య పడొద్దని.. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన శ్రీరాం సోమన్న, చిన్న వంగరకు చెందిన బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు బొమ్మరబోయిన నగేశ్ తండ్రి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శనివారం ఎర్రబెల్లి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, నాయకులు సుధీర్‌కుమార్, విజయ్‌పాల్‌రెడ్డి, స్వామి, రాజు, భాస్కర్‌రావు, రాజేందర్‌నాయక్, శ్రీనివాస్, రమేశ్, నివాస్, సతీశ్ పాల్గొన్నారు.

పరిశోధనలపై ఆసక్తి పెంచాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 22 : పాఠశాల విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తిని పెంచాలని జిల్లా సైన్స్ అధికారి అప్పారావు సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి 'శాస్త్రవేత్తగా ఒక రోజు' అనే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దగ్గరలో రీసెర్చ్ ల్యాబ్‌ను సందర్శించుట, రీసెర్చ్ స్కాలర్‌తో ఇంటరాక్టింగ్, ఎన్జీవో సహకారంతో సైన్స్ ఆక్టివిటీ చేయించడం వంటివి ఏప్రిల్ 5 లోపు వెబ్‌సైట్ ద్వారా పంపించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9849598281 నంబర్‌లో సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

పశుపోషణతో ఆదాయం పెంచుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 22 : నేటి యువ రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ ద్వారా ఆదాయం పెంచుకోవాలని కృషి విజ్ఞానం కేంద్రం సమన్వయకర్త డాక్టర్ మాలతి సూచించారు. మండలంలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో మూడు రోజుల పాటు రైతులకు పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా అనేక లాభాలు ఉన్నాయన్నారు. కోళ్ల ఎంపిక, జాగ్రత్తలు, వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. డాక్టర్ రామచంద్రు, కిరణ్ కుమార్, విజయనిర్మల, శిరీష, క్రాంతి కుమార్, రాంబాబు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు పెద్దవంగర విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

పెద్దవంగర, మార్చి 22: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు పెద్దవంగర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో బీ శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించగా విద్యార్థిని సాద్విక 400 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, 100 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, కే నందిని జావాలిన్ త్రోలో ప్రథమ స్థానం, కే అంజలి 400 మీటర్ల పరుగు, జావలిన్ త్రోలో తృతీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి ఈ మేరకు వీరు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కాగా, ఫిజికల్ డైరెక్టర్ కంచెర్ల ప్రభాకర్‌తోపాటు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

శ్రీ లక్ష్మీప్రసన్న రియల్ ఎస్టేట్స్



★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-336910

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్

★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-332483

WANTED
jobs Apply Now!
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:9908432153 & 7288826032.
NTW-6572

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

TOURS & TRAVELS
★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌థామ్ యాత్ర. రై+బ+బో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
NT-1899

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తొర్రూరు : హరిపిరాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కురవి : విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న అధికారులు

దంతాలపల్లి : దాట్లలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

మహబూబాబాద్ రూరల్ : ప్రతిజ్ఞ చేస్తున్న ఆరోగ్య మిత్ర సభ్యులు

మహబూబాబాద్ రూరల్/కురవి/తొర్రూరు/ దంతాలపల్లి, మార్చి 22 : ప్రపంచ జల దినోత్సవాన్ని శనివారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని అడ్వకేట్ కాలనీలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సామాజిక వేత్త పరికిపండ్ల అశోక్ పాల్గొని మాట్లాడుతూ జలమే జీవన ఆధారమన్నారు. ప్రతి ఒక్కరూ నీటి కాలుష్యాన్ని అరికట్టి, నీటిని పొదుపు చేయాలని సూచించారు. అనంతరం మహిళల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నాగవాణి, రమేశ్, ఉషారాణి, సరోజ, ఉమా, మనీషా పాల్గొన్నారు. అలాగే, కురవిలోనిరైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సింహాస్వామి పాల్గొని మాట్లాడారు. నీటి వృథాను అరికట్టాలని సూచించారు. జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేముల సురేశ్, తహసీల్దార్ సునీల్‌కుమార్, ఎంపీడీవో వీరబాబు, ఏవో నర్సింహారావు, సహాయ భూగర్భ జల అధికారులు శ్రీనివాస్, స్నేహ, చేతన్, మురళి పాల్గొన్నారు. అనంతరం జల ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. తొర్రూరు మండలంలోని హరిపిరాల పాఠశాలలో బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. బాలవికాస ప్రతినిధి పీ సుజాత, జడ్పీహెచ్‌ఎస్ ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సుధాకరాచారి, పీఎస్ హెచ్‌ఎం దుర్గయ్య, బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ, ఎం సరిత, తోట అశోక్ పాల్గొన్నారు. దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం, దాట్ల గ్రామాల్లో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సంస్థ ప్రతినిధి కందునూరి సుకన్య, శోభ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

భూ వివాదంలో ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్, మార్చి 22 : ఓ భూవివాదంలో ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన ఘటన శనివారం చోటు చేసుకున్నది. రూరల్ ఎస్సై దీపికారెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని శనిగపురం శివారులోని భూక్యా శ్రీను, వారి కుటుంబ సభ్యుల భూమిని పట్టణానికి చెందిన ప్రమోద్‌రెడ్డి, వీరన్న, పూర్ణచందర్‌రెడ్డి ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. విషయం తెలుసుకున్న భూక్య శ్రీను, కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి ప్రశ్నించగా ఆ ముగ్గురు కులం పేరుతో దూషించి, ఘర్షణ పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నివాళులర్పిస్తున్న వద్దిరాజు కిషన్

గుండెపోటుతో ఒకరి మృతి

ఇనుగుర్తి, మార్చి 22 : మండల కేంద్రానికి చెందిన మున్నూరుకాపు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకన్న(50) గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఆయన మృతదేహానికి బీఆర్‌ఎస్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధితులను పరామర్శించారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

మరిపెడ, మార్చి 22 : పురుగుల మందు తాగి ఒకర ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పురుషోత్తమాయగూడెంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన వల్లందాసు సోమయ్య(50) ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు గమనించి మండల కేంద్రంలోని దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మంలోని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

అవమానం భరించలేక యువకుడి ఆత్మహత్యాయత్నం

మరిపెడ, మార్చి 22 : దొంగతనం విషయంలో సొంత వారే అనుమానించడంతో అవమానం భరించలేక ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన మాకుల తండాలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. తండాలో ఇటీవల ఓ దొంగత నం జరుగగా బోడ రమేశ్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ సొంత వారే పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టారు. అంతేకాకుండా ప్రతి విషయంలో అతడిని పేరు ప్రస్తావిస్తూ మనోవేదనకు గురిచేశారు. దీంతో రమేశ్ శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు వేసుకొని నిప్పటించుకున్నాడు. ఇంట్లో నుంచి పొగ రావడం స్థానికులు తలుపులు పగులగొట్టి అతడిని కాపాడారు. బాధితుడికి స్వల్ప గాయాలు కాగా, మంటల్లో సామగ్రి కాలిపోయి సుమారు రూ.1.50లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

తొర్రూరు, మార్చి 22 : మాటేడులో శనివారం కారు–బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. వరంగల్‌కు చెందిన పున్నంచందర్ తన బైక్‌పై దంతాలపల్లి నుంచి తొర్రూరుకు వెళుతున్నాడు. అదే సమయంలో సూర్యాపేట జిల్లా పాతర్లపాడుకు చెందిన కారు డ్రైవర్ ఆలకుంట్ల వెంకటేశ్వర్లు, కరీంనగర్ నుంచి తిరిగి వస్తుండగా పోలేపల్లి స్టేజీ మలుపు వద్ద ఓ లారీని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పున్నంచందర్ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనంలో దవాఖానకు తరలించారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి

చిన్నగూడూరు, మార్చి 22 : ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని ఎంసీహెచ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లి పీహెచ్‌సీని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వైద్యాధికారి ప్రవీన్‌కుమార్, రాజు, వలీ ఉద్దీన్, రాధాకుమారి, మాధవి పాల్గొన్నారు.

అబార్షన్ ఘటనలో దవాఖానపై చర్యలు శూన్యం

అమ్మ దవాఖానలో విచారణ చేపడుతున్న అధికారులు

తొర్రూరు మార్చి 22 : పట్టణంలోని ప్రైవేట్ దవాఖానలో బాలికకు అబార్షన్ చేసిన ఘటనలో వైద్యాధికారుల వ్యవహారం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అక్రమంగా అబార్షన్ చేసిన అమ్మ ప్రైవేట్ దవాఖానపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలికకు ఆ దవాఖానలో అబార్షన్ చేయించారని స్పష్టమైన సమాచారం ఉన్నప్పటికీ వైద్యాధికారులు కేవలం నోటీసులు, మెమోలు జారీ చేసి, చేతులు దులుపుకునేందుకు సిద్ధమవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వైద్యాధికారులు నాలుగు గంటల పాటు చర్చలు జరిపి, దవాఖానపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా వెళ్లిపోయారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల వైద్యాధికారులు తొర్రూరులోని కొన్ని డయాగ్నస్టిక్ సెంటర్లలో ధరల పట్టిక, సరైన పరికరాలు లేకపోవడంతో వెంటనే సీజ్ చేశారు. అయితే, అక్రమంగా అబార్షన్ చేసిన దవాఖానపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే, కొద్ది రోజుల క్రితం తొర్రూరులోని మురికికాలువలో 7 నెలల పిండం లభ్యమైంది. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు వైద్యాధికారులు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇలాంటి ఘటనలు జిల్లాలో మరెన్ని జరిగినా, అధికారుల విధానం మాత్రం అలాగే ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా, ఈ విషయమై డీఎంహెచ్‌వో మురళీధర్ వివరణ కోరగా అమ్మ ప్రైవేట్ దవాఖానలో ఘటనపై ఇప్పటికే విచారణ చేపట్టామని, ఇంకా రెండు రోజుల్లో పూర్తి వివరాలు తెలుస్తాయని చెప్పారు. దవాఖానకు షోకాస్ నోటీసులు, మెమోలు జారీ చేస్తామన్నారు. ఫోరెన్సిక్ వివరాలు వచ్చాక లోతుగా విచారణ చేపట్టి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అమ్మ ప్రైవేట్ దవాఖానకు అబార్షన్ చేసే అనుమతులు లేవని, ఈ విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఇంటి పన్నుల పెంపుపై ప్రజల ఆందోళన

ర్యాలీ నిర్వహిస్తున్న జేఏసీ బాధ్యులు

మరిపెడ, మార్చి 22 : మరిపెడ పురపాలక సంఘంలో ఇంటి పన్నులపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పన్నులను ఇష్టానుసారంగా పెంచారని, వెంటనే తగ్గించాలంటూ ఇంటి పన్నుల బాధితుల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఇంటి యాజమానులు పన్నులు చెల్లించవద్దంటూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో కొంత సేపు వాగ్వాదం జరిగింది. అనంతరం జేఏసీ బాధ్యులు నినాదాలు చేసుకుంటూ కార్గిల్ సెంటర్ నుంచి రాజీవ్ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్‌తోపాటు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ ఆందోళనపై కమిషనర్ నరేశ్‌రెడ్డిని వివరణ కోరగా ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారమే ఇంటి పన్నులు వసూలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 57 శాతం మాత్రమే బకాయిలు వసూలైనట్లు తెలిపారు. సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీసుల అదుపులో ఉన్న బీఆర్‌ఎస్వీ నాయకులు

విద్యాశాఖకు నిధులు కేటాయించాలి

మరిపెడ, మార్చి 22 : కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనను సవరించి, విద్యాశాఖకు 15 శాతం నిధులను కేటాయించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు భూక్య ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న నాయకులను పోలీసులు శనివారం ముందుస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. ప్రశ్నించే గొంతులను ఆపడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి, విద్యా వ్యవస్థలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో భూక్యా భానునాయక్, వీరబాబు ఉన్నారు.

పీఎం కుసుమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 22 : రైతులు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రవేశ పెట్టిన పీఎం కుసుమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ సూచించారు. శనివారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో జిల్లా విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తమ వ్యవసాయ భూముల్లో సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. దీని కోసం ప్రభుత్వం ద్వారా బ్యాంకులు రైతులకు రుణం అందిస్తాయన్నారు. అనంతరం ఈ పథకంపై రైతులకు ఎస్‌ఈ నరేశ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈ విజయ్ కుమార్, మధుసూదన్, రెడ్‌కో ఇంజినీర్ సత్యనారాయణ మూర్తి, రాజ్యలక్ష్మి, ప్రశాంత్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నెల్లికుదురు, మార్చి 22 : గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు 9 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బీ ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎంపీడీవో బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 25న సమస్యల పరిష్కారానికై చేపట్టి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకన్న, సుభాన్, చందుపాష, బాషా, హన్మ, వెంకటయ్య, రాంకోటి, బాలాజీ పాల్గొన్నారు.

రెండో రోజు పదో తరగతి పరీక్ష ప్రశాంతం

మహబూబాబాద్ రూరల్/దంతాపల్లి, మార్చి 22 : జిల్లాలో రెండో రోజు శనివారం నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్ష అన్ని సెంటర్లలో ప్రశాంతంగా ముగిసినట్లు డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. మొత్తం 8,185 మంది విద్యార్థులకు 8,177 మంది హాజరు కాగా, ఎనిమిది మంది పరీక్షకు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మొత్తం 99.9 శాతం హాజరు నమోదైనట్లు తెలిపారు. పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష సెంటర్‌ను డీఈవో రవీందర్‌రెడ్డి సందర్శించారు. అలాగే, దంతాలపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లోని పరీక్ష కేంద్రాన్ని తొర్రూరు ఆర్డీవో గణేశ్ పరిశీలించారు.

హైకోర్టు న్యాయవాదిగా భూక్యా తండా యువకుడు

గణేశ్ నాయక్

తొర్రూరు, మార్చి 22: మండలంలోని కొమ్మనపల్లి శివారు భూక్యా తండాకు చెందిన భూక్యా గణేశ్ నాయక్ హైకోర్టు న్యాయవాదిగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన గణేశ్ ఆల్ ఇండియా బార్ పరీక్ష (ఏఐబీఈ)లో కూడా ఉత్తీర్ణులయ్యారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడుతూ ఉచిత న్యాయ సాయం అందిస్తున్నారు. గిరిజన యువత న్యాయవాదులుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ, వారికి సాయంగా ఉంటానని తెలిపారు.

బడ్జెట్‌లో ఉక్కు పరిశ్రమ ఊసేది?

బయ్యారం మార్చి 22 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసు లేకపోవడం అన్యాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కుంట ఉపేందర్ అన్నారు. వల్లాల వెంకన్న అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలోని వేజేళ్ల సైదులు రావు భవనంలో నిర్వహించిన సమావేశంలో ఉపేందర్ మాట్లాడారు. విభజన చట్టంలో ఆమోదం లభించిన బయ్యారం ఉక్కు పరిశ్రమకు బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం దారుణమన్నారు. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని విమర్శించారు. సమావేశంలో మండ రాజన్న, నంబూరి మధు, నిడికొండ చంటి, అంగిరేకుల నాగేశ్వరరావు, విజయ, మోహన్, పురుషోత్తం పాల్గొన్నారు.

భరోసా కేంద్రం సమర్థవంతంగా పని చేయాలి : ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, మార్చి 22 : భరోసా కేంద్రం సేవలపై మరింత అవగాహన కల్పించేందుకు సమర్థవంతంగా పని చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం పట్టణంలోని భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించి, సేవలపై సమీక్ష నిర్వహించారు. 2024లో భరోసా కేంద్రం ద్వారా 56 మంది బాధితులకు రూ.20.75లక్షలు అందించినట్లు తెలిపారు. బాధితులకు మానసిక, లీగల్ కౌన్సెలింగ్‌ను బలోపేతం చేయాలన్నారు. స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సైలు దీపికారెడ్డి, సునంద, భరోసా టీం జ్యోష్ణ, జయశ్రీ, పార్వతి, రేణుక, మౌనిక పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు

గంగారంలోని రైతు ఆగ్రోస్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఏవో విజయనిర్మల

గంగారం/మరిపెడ, మార్చి 22 : రైతులకు ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల హెచ్చరించారు. శనివారం గంగారంలోని రైతు అగ్రోస్ కేంద్రం, కోమట్లగూడెంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఏవోలతో కలిసి ఆమె తనిఖీ చేశారు. గోదాంలోని యూరియాను పరిశీలించారు. ఏవో రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి ధరనీశ్ పాల్గొన్నారు. అలాగే, మరిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ దుకాణాల నిర్వాహకులతో ఏవో వీరాసింగ్ సమావేశం నిర్వహించారు. రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉప్పల కృష్ణ, జనరల్ సెక్రటరీ హరీశ్, కోశాధికారి సురేందర్, జాయింట్ సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

పాలాభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

నెల్లికుదురు, మార్చి 22 : ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండల అధ్యక్షుడు తూళ్ల వెంకన్న, గుండెపాక ఉప్పలయ్య, జిలకర యాలాద్రి, హరీశ్, మురళి, అశోక్, సోమనర్సయ్య, మల్లేశ్, ఎల్లయ్య, రామస్వామి, రంగస్వామి, రాములు, సుభాన్ పాల్గొన్నారు.

బ్యాటరీ ట్రై సైకిల్ అందించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న భూక్యా భద్రు

నర్సింహులపేట, మార్చి 22 : రెండు కాళ్లు పని చేయకుండా నడవలేని పరిస్థితిలో ఉన్న తనకు మూడు చక్రాల బ్యాటరీ వాహనం కోసం నెల రోజుల క్రితం మంజూరు పత్రం ఇచ్చి, ఇప్పటికీ వాహనం ఇవ్వలేదని పడమటిగూడెం జీపీ పరిధి గ్యామ తండాకు చెందిన భూక్యా భద్రు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశాడు. ఎక్కడికి వెళ్లినా తండాకు చెందిన మరో వ్యక్తి వాహనాన్ని రూ.200 కిరాయికి తీసుకొని వెళ్లాల్సి వస్తున్నదని తెలిపాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, బ్యాటరీ వాహనం ఇవ్వాలని కోరాడు.

వేసవిలో ఆయిల్‌పామ్ చెట్లను రక్షించాలి

దంతాలపల్లి, మార్చి 22 : వేసవిలో ఆయిల్‌పామ్ చెట్లకు ఎండ తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి బీ మానస సూచించారు. శనివారం మండలంలోని కుమ్మరికుంట్ల, గున్నెపల్లిలో ఆయిల్‌పామ్ తోటలను ఆమె పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవో దీక్షిత్‌కుమార్, ఆయిల్‌షెడ్ ఫిల్డ్ అసిస్టెంట్ అఖిల్, రైతులు వెంకట్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు పరామర్శ

దంతాలపల్లి/తొర్రూరు, మార్చి 22 : దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్లలో కారోబార్ కొంపెల్లి వెంకన్న ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శనివారం కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పరా మర్శించారు. అలాగే, దాట్లలో గీత కార్మికుడు చిర్ర శ్రీను చెట్టు పైనుంచి పడి గాయపడగా ఆయనను పరామర్శించారు. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుండగాని లింగయ్య, మండల అధ్యక్షుడు కారుపోతుల అనిల్, కార్యదర్శి గుండ్ల యాకస్వామి, గుర్రం యాకన్న, ఉప్పలయ్య, సంపెట సురేశ్, యాకస్వామి, వెంకట్‌నారాయణ, జంపన్న, లక్ష్మణ్, పుల్లయ్య, మల్లేశం పాల్గొన్నారు. అలాగే, తొర్రూరు మండలం హరిపిరాల గ్రామానికి చెందిన సుంచ్ సంతోష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి పరామర్శించారు.

24న 'చలో కలెక్టరేట్'

మహబూబాబాద్ రూరల్, మార్చి 22 : పట్టణంలో ఆక్రమణకు గురువుతున్న ప్రభుత్వ ఓసీ క్లబ్‌ను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీ అజయ్ సారథి కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రెండు ఎకరాల ఓసీ క్లబ్‌ను కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వెంకన్న, సాంబలక్ష్మి, శ్రావణ్, ఎండీ ఫాతిమా, అశోక్, శంకర్, యాకన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ఇనుగుర్తి/నెల్లికుదురు, మార్చి 22 : ఇనుగుర్తిలోని జడ్పీ హైస్కూల్‌తో పాటు నెల్లికుదురులోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎన్ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ మేరకు ఫౌండేషన్ బాధ్యులు జయకృష్ణ, నరేశ్‌ను ఇనుగుర్తి స్కూల్ హెచ్ఎం, ఎంఈవో రూపారాణితోపాటు నెల్లికుదురు స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్ అభినందించారు. ఫౌండేషన్ బాధ్యులు ఎల్ యుగేందర్, బానోత్ లక్ష్మణ్ సింగ్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 22 : మండలంలోని సీత్లతండాలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై ఎక్సైజ్ పోలీస్ శనివారం దాడులు చేశారు. ఈ సందర్భంగా 50 కేజీల నల్లబెల్లం, 30 కేజీల పటిక, 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా రవాణకు ఉపయోగిస్తున్న మూడు బైక్‌లను సీజ్ చేసినట్లు డివిజన్ ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు.